కృష్ణకాలనీ : వేశాలపల్లి కొనుగోలు కేంద్రంలో వర్షానికి ధాన్యం తడవకుండా కవర్లు కప్పిన రైతులు

గణపురం : మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షానికి నీట మునిగిన వరి పంట

భూపాలపల్లి : కాశీంపల్లిలో ధాన్యంపై పరదాలు కప్పిన రైతులు

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

నిండా ముంచిన వాన

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ఈదురుగాలులు, అకాల వర్షంతో అన్నదాత అతలాకుతలమవుతున్నాడు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కండ్లముందే వరదలో కొట్టుకుపోయింది. మిగిలిన కాసిన్ని వడ్లను కాపాడుకోవడానికి రైతులు తంటాలు పడుతున్నారు. పలు చోట్ల వరి పంట నేలవాలి మొలకెత్తింది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వరుణుడి పాలు కావడంతో చేసేదేమీ లేక రైతులకు కన్నీరే దిక్కయింది. పంటను కోసి విక్రయించుకుందామని ఆశపడిన రైతులకు అధికారులు తేమ పేరుతో కొర్రీల పెట్టడంతో 20 రోజులుగా ఎండలో ఆరబోశారు. ఇటీవల కురిసిన వర్షం కొంత రైతులను దెబ్బ కొట్టగా గురువారం రాత్రి, శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం మరింత నష్టాన్ని చేకూర్చింది. కొనుగోలు కేంద్రాలు సరిగా లేకపోవడం, ధాన్యం కాంటాలు కాకపోవడంతో నిల్వలు పేరుకుపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.

మల్హార్ : తాడిచర్లలో తడిసిన ధాన్యం

వెంకటాపూర్ : వెల్తుర్లపల్లి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

ములుగు : తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న మహిళా రైతు

వెంకటాపూర్ : రామప్పలో కురుస్తున్న వర్షం

ములుగు : కొనుగోలు కేంద్ర వద్ద తడిసిన ధాన్యం

ములుగు, భూపాలపల్లిలో వర్షపాతం వివరాలు

ములుగు రూరల్, మే 17 : ములుగు జిల్లా కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం ఎండ ఉండగా మధ్యాహ్నం వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. గురువారం రాత్రి భారీ వర్షం కురవగా ములుగు మండలంలో 48.4 మిల్లీ మీటర్లు, వెంకటాపూర్‌లో 22.4, గోవిందరావుపేట 21.4, తాడ్వాయి 19.4, ఏటూరునాగారం 13.4, కన్నాయిగూడెం 13.8, వాజేడు 6.4, వెంకటాపురం(నూగూరు) 18.4, మంగపేట 26.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

భూపాలపల్లి రూరల్, మే 17 : భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు 20.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహాదేవ్‌పూర్ మండలంలో 20.6 మిల్లీ మీటర్లు, మహాముత్తారంలో 12.4, కాటారంలో 19.4, మొగుళ్లపల్లిలో 13.2, చిట్యాలలో 14.2, రేగొండలో 39.8, టేకుమట్లలో 13.4, గణపురంలో 47.2, మల్హార్‌లో 14.2, పలిమెలలో 8.2, భూపాలపల్లి మండలంలో 23.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న రాజారావు

లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేయాలి

సీఆర్‌డీ మెంబర్ సెక్రటరీ రాజారావు

మహదేవపూర్ (కాటారం), మే 17 : లక్ష్యం మేరకు నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ మెంబర్ సెక్రటరీ రాజారావు అన్నారు. శుక్రవారం టెక్నికల్ మెంబర్ అబీద్ ఖాన్‌తో కలిసి కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీలో భాగంగా జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పనులను ఆయన పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత కొలతల ప్రకారం పని చేస్తేనే రూ. 300 వస్తాయన్నారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించి మొక్కల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి, ఏపీడీ మంజులాదేవి, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో నరేశ్

5లోపు పాఠశాలల్లో పనులు పూర్తవ్వాలి

గణపురం, మే 17 : వచ్చే నెల 5లోపు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తవ్వాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో నరేశ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాణ్యతలో రాజీ పడకుండా పాఠశాలల ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే 25 శాతం అడ్వాన్స్ పేమెంట్ చేశామన్నారు. సమావేశంలో ఎంపీడీవో భాస్కర్, కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, విజేందర్, హేమంత్, శ్రీకాంత్, నరేశ్, నవీన్, రమేశ్, శరత్, రాజు, అజయ్, గౌతమి, సరిత, నాగమణి, దివ్య, షఫీ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పారిశుధ్య విధులు నిర్వర్తించాలి

మహదేవపూర్, మే 17 : గ్రామాల్లో పక్కాగా పారిశుధ్య విధులు నిర్వర్తించాలని డీఎల్‌పీవో, మండల ప్రత్యేక అధికారి వీరభద్రం పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, డ్రైనేజీల్లో చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించాలన్నారు. తాగు నీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. అలాగే మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులను పాఠశాలల ప్రారంభంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్, కార్యదర్శులు సమ్మయ్య, అంకూస్, దామోదర్‌రెడ్డి, సతీశ్, రాజు, సృజన్, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

భూసారంతోనే మేలైన సాగు

మహదేవపూర్, మే 17 : భూసారంతోనే మేలైన పంటల దిగుబడి వస్తుందని ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని అంబటిపల్లిలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. నత్రజని, భాస్వరం, పొటాష్‌తోపాటు సూక్ష్మ పోషకాలను సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని చెప్పారు. ప్రథమ పోషకాలతోపాటు ద్వితీయ, సూక్ష్మ పోషకాలను తప్పని సరిగా వాడాలని ఏరిస్ కంపెనీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పున్నంచందర్ సూచించారు. సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులను వాడాలని చెప్పారు. గ్రామ రైతులతో ఏరిస్ కంపెనీ సిబ్బంది కుమార్, శ్రీకాంత్, ఓదెలు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి

మహదేవపూర్, మే 17 : నింబంధనలు పాటించని ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పూల్‌సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలంలోని పెద్దంపేట గోదావరి పరివాహక ప్రాంతంలోని క్వారీలను గిరిజన సోసైటీల ద్వారా ఆదివాసీలకు కేటాయించాలన్నారు. ఈ క్వారీల్లో మనుషులతోనే తవ్వకాలు చేపట్టాలని నింబంధనలున్నా కాంట్రాక్టర్‌లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జేసీబీలతో ఇసుకను తరలిస్తే ప్రతి గిరిజన కుటుంబానికి నెలకు రూ. 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మడె కుమార్ పాల్గొన్నారు.

66 లారీలకు రూ. 75,485 జరిమానా

ఏటూరునాగారం, మే 17 : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నిలిపిన 66 లారీలకు రూ. 75,485 జరిమానా విధించినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా 66లారీలు రోడ్డుపై నిలిపి ఉండడంతో జరిమానా విధించినట్లు తెలిపారు. అంతే కాకుండా డ్రంక్ డ్రైవ్ పరీక్షలు చేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా లారీలు రోడ్డుపై పార్కింగ్ చేసినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

రైతులకు బోనస్ వెంటనే అందించాలి

మహదేవపూర్, మే 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.500 బోనస్ వెంటనే అందించాలని కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మమతా మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం సరి కాదన్నారు. షరుతులు లేకుండా అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. అలాగే అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని మమతా మనోహర్ డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం, మే 18 : పీవో గారు తమ సమస్యలు వినండంటూ ఆదివాసీ మహిళలు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలోని కుమ్రంభీం విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గిరిజన అభివృద్ధి కోసం ఐఏఎస్‌లను పీవోలుగా నియమిస్తున్నా సమస్యలు పరిష్కారమవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవోకు నేరుగా సమస్యలు విన్నవించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వస్తే తమను కలవనీయడంలేదని, దీంతో సిబ్బందికి వినతిపత్రం ఇచ్చి వెనుదిరుగాల్సి వస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ మహిళా సంఘాల ప్రతినిధులు శమంతకమణి, సోయం రత్న, సోయం సత్యమ్మ, వాసం భవాని, గొంది గౌరమ్మ, యాలం దేవి, సోయం లక్ష్మి, తల్లాడి విజయ, సుమలత, కమల, జమున, బడే లలిత, లక్ష్మి పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, మే 17 : ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్య, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, రవాణా, పోస్టల్ అధికారులతో ఆయ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫస్టియర్‌లో 1,015 మంది, సెకండియర్‌లో 426, మొత్తం 1,441 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సకాలంలో చేరుకునేలా అదనపు బస్సులు నడపాలని ఆదేశించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి దేవరాజు, డీఈవో రాంకుమార్, డీపీవో నారాయణరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ములుగురూరల్, మే 17 : పాఠశాలల పునఃప్రారంభం రోజు విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో జీ పాణిని శుక్రవారం తెలిపారు. జిల్లాలో 510 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 31,796 మంది విద్యార్థుల కోసం 2,12,554 పాఠ్య పుస్తకాలు అవసరం ఉండగా ప్రభుత్వం ఇప్పటి వరకు 66వేల పుస్తకాలు జిల్లాకు సరఫరా చేసిందన్నారు. వాటిని మండలకేంద్రాల వారీగా భద్రపర్చామని తెలిపారు. అంతేకాకుండా యూనిఫామ్ పంపిణీకి సైతం తగిన ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని 421 పాఠశాలల్లోని 19,645మంది విద్యార్థులకు ఒక జతకు సరిపడా 40,605 మీటర్ల యూనిఫామ్ క్లాత్ వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కొత్త డిజైన్ ప్రకారం డీఆర్‌డీఏ సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా కుట్టించనున్నట్లు చెప్పారు.

అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మే 17 : అప్రమత్తతోనే మోసాలకు చెక్ పెట్టవచ్చని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టెక్నాలజీని వాడుకుని సైబర్ నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారని, ప్రజలు అనవసర లింక్‌లను క్లిక్ చేయొద్దని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటీపీలు, పాస్‌వర్డులు, ఎవరికీ చెప్పొద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, లాటరీలు, బ్యాంకుల రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశ చూపి మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడిన బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

- డంపింగ్ యార్డులను వినియోగంలోకి తీసుకురావాలి
- తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- వైకుంఠధామాల్లో మొక్కలు నాటండి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 17: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, తాగునీటి సమస్యలపై మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎంఈవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ మొదటి వారంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. పూర్తి స్థాయిలో పనులు జరిగిన తర్వాతే కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించాలని, ఉచితంగా ఇసుక అందించేందుకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇస్తామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు నీరు అందకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి గ్రామాల్లో తాగునీరు అందించాలన్నారు. అలాగే డంపింగ్ యార్డులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, ఇంటింటా సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో వర్మీ కంపోస్టు తయారు చేసి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఆరు బయట చెత్త వేసే వారికి జరిమానా విధించాలని సూచించారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. వైకుంఠధామాల్లో పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రాబోయే 4, 5 రోజుల్లో ప్రత్యేక టీం జిల్లాలో పర్యటనకు వస్తుందని, వచ్చే వారం వరకు పనుల్లో పురోగతి కనిపించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, డీఈవో రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఏటూరునాగారం, మే 17 : జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ రీజియన్ పరిధిలోని గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 23న ఏటూరునాగారంలో బాలురు క్రీడా పాఠశాలలో బాలురకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆర్‌సీవో రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 25న ఏటూరునాగారంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో బాలికలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. టీసీ, టెన్త్ మెమో, కులం, ఆదాయం, నివాసం ధృవీకరణ పత్రాలతో ఉదయం పది గంటలకు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. బాలికలకు కాటారం, ఏటూరునాగారం, వెంకటాపురం, కొత్తగూడ, కేసముద్రం, మహబూబాబాద్ కళాశాలల్లో, బాలురకు కాటారం, ఏటూరునాగారం, ములుగు, దామరవంచ, మహబూబాబాద్, మరిపెడ, రెడ్యాలలోని కళాశాలల్లో ప్రవేశం కోసం కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యూనిఫామ్స్‌ను వినియోగించుకోవాలి

- ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు రూరల్ : మాట్లాడుతున్న శ్రీజ

గోవిందరావుపేట, మే 17 : సర్కార్ బడుల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా అందిం చే స్కూల్ యూనిఫామ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. మండలకేంద్రంలో మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్ కుడుతున్న కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం ఉచితంగా స్కూల్ డ్రెస్‌లు అందిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సీసీలు రజియా, శ్యామ్‌సుందర్, సుభాషిణి ఉన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

ములుగురూరల్ : అమ్మ ఆదర్శ పా ఠశాలల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం పాఠశాలల కమిటీ పనుల పురోగతిపై డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఏపీఎంలు, ఏఈలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

SVS GROUP OF INSTITUTIONS
BHEEMARAM-506 015, HANAMKONDA (Dist.)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Hyd)
Phone No.: 9391949237
Email: info@svsit.ac.in, www.svsit.ac.in
WALK IN INTERVIEW
For Additional Faculty
On 18-05-2024 from 10.00 AM Onwards
Professors, Associate Professors & Asst. Professors
In the following Engineering/ MBA/ Pharmacy/ H&S Departments having Ph.d in relevant branches with First Class in PG
Qualifications & Pay as per AICTE Norms Attend along with all relevant Certificates, Aadhar & PAN Documents.
Sd/- SECRETARY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

మాజీ జీఎంను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, మే 17 : ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావును శుక్రవారం కేటీకే- 5 ఇంక్లైన్ గనిలో టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య, నాయకులు రాయిశెట్టి కనకయ్య, దేవరకొండ మధు, నరేశ్, నేత కిరణ్, నందికొండ రమణారెడ్డి, నరేందర్, కందుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికల ప్రవేశాలకు దరఖాస్తులు

ములుగురూరల్, మే 17 : జిల్లాలోని అనాథ బాలికలు, తల్లిదండ్రులు వదిలివేసిన బాలికలు, బాలసదనంలో చదువుతున్న బాలికలు హైదరాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల నిమిత్తం చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 80960 50491, 94916 89981 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

గోవిందరావుపేట : ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట, మే17 : అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నర్సింహనాయక్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా రైతులకు భరోసా కల్పించడంలేదన్నారు. కార్యక్రమంలో మండల రైతు కమిటీ అధ్యక్షుడు సూరినేని రవీందర్, నాయకులు సాంబశివరావు, రాకేశ్, అల్లంనేని హన్మంతరావు, శ్రీనివాస్‌రావు, లింగయ్య పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో కురిసిన భారీ వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని వారు శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఆకుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్, యూత్ ప్రెసిడెంట్ రాంశెట్టి మనోజ్, నాయకులు అడప లక్ష్మీనారాయణ, కన్నెబోయిన ఐలయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ సాగర్ల రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

వాజేడు/ వెంకటాపురం (నూగూరు) మే 17 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో వాజేడు మండలంలోని జడ్పీఎస్ పాఠశాల, వెంకటాపురం మండలంలోని అలుబాకలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ములుగు ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి సం దర్శించారు. సౌకర్యాలపై రెవెన్యూ అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్లు శ్రీరాముల శ్రీనివాస్, వీరభద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు రాహుల్‌చంద్ర వర్మ, మహేందర్, ఎంపీవో శ్రీకాంత్‌నాయుడు, గిర్దావర్ కుమారస్వామి ఉన్నారు.

వాజేడు : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో